www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 24 డిసెంబర్ 2024
5
తిరుపతి



తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్‌లో ఆర్టీసీ ఉద్యోగి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్‌లో ఆర్టీసీ ఉద్యోగికి చోటు దక్కింది. ఇటీవల విజయవాడలో బుడమలేరు వాగు పొంగి ప్రజాజీవనం అస్తవ్యస్తం అయిన సందర్భాన్ని తన స్వీయ రచనతో అందరి కళ్లు చమర్చేలా ఆలపించి ఆకట్టుకున్న ఆర్టిసి ఉద్యోగి గుండ్లూరు సుబ్రహ్మణ్యంకు విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ యువి రత్నం, జాతీయ కన్వీనర్ డాక్టర్ ధనాసి ఉషారాణి, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ బాలచందర్, చివుకుల సాంబశివరావు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఇంజినీర్ల నిర్లక్ష్యం

ఐరన్ బ్రిడ్జికి ఆటంకం

- రెండేళ్లుగా అసహనం
- ప్రజాపరిష్కార వేదికలో రచ్చ

ప్రజాశక్తి తిరుపతి టౌన్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొన్ని అభివృద్ధి పనులు తీర్మానాలకే పరిమితం అవుతున్నాయి.. 80 మంది ఇంజినీర్లు ఉన్నా, 20 అడుగుల ఐరన్ బ్రిడ్జి నిర్మాణం జరగకపోవడమే నిలువెత్తు సాక్ష్యం. రాయల్‌చెరువు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించడం వల్ల కస్తూరిబాయి, కర్నాలవీధికి రాకపోకలు తెగిపోయాయి. స్థానికుల ఆందోళన ఫలితంగా కనెక్టివిటి కోసం 20 అడుగుల ఐరన్ బ్రిడ్జి నిర్మించాలని అనుకున్నారు. అయితే రెండేళ్లుగా ఈ పనులు సాగుతూనే ఉన్నాయి. తాజాగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కార్పొరేటర్ నరసింహాచారి ఈ విషయమై నిలదీయడంతో కొంతసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ రెండు వీధుల్లో అనేకమంది వ్యాపారులు ఉన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి పుణ్యమా అని తమ వ్యాపారాలు తగ్గాయని వారు వాపోతున్నారు.

కౌన్సిల్లో తీర్మానం చేసినా...

ఇంజినీర్ల కొరత లేదు. 80 మంది ఉన్నారు. అయితే 20 అడుగుల ఐరన్ బ్రిడ్జి నిర్మాణానికి ఎందుకు పూనుకోవడం లేదన్నది అర్థం కాని ప్రశ్న. రెండున్నరేళ్ల క్రితం కస్తూరిబాయ్, కర్నాలవీధి స్థానికుల ఆందోళనల ఫలితంగా ప్రజల రాకపోకల సంబంధాలు కొనసాగేలా 20 అడుగుల ఐరన్ బ్రిడ్జి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కౌన్సిల్లోనూ తీర్మానం చేశారు. అప్పటి వైసిపి ప్రభుత్వం రాయలచెరువు రోడ్డు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టింది. కర్నాలవీధి, కస్తూరిబాయి వీధికి వెళ్లాలంటే అండర్ బ్రిడ్జి అడ్డు రావడంతో స్థానికుల ఇబ్బందులను గుర్తించి 25వ డివిజన్ కార్పొరేటర్ నరసింహాచారి ఐరన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కౌన్సిల్లో చర్చకు లేవనెత్తారు.

కౌన్సిల్లో ఆమోదం తెలిపి పనులు చేస్తామని ప్రకటించింది. రూ.14 లక్షలు ఖర్చు అవుతుందని ఇంజినీర్లు అంచనాలను రూపొందించారు. అయితే ఇప్పటికీ ఈ పనులను మొదలు పెట్టలేదు. ఈ సమస్యపై కార్పొరేటర్ నరసింహాచారి మూడునెలల క్రితం ధర్నా చేసినా ఫలితం లేకపోయింది. 50 డివిజన్లలో ఒక్కో సచివాలయానికి ఒక్కరు చొప్పున 50 మంది ఇంజినీర్లు ఉన్నారని, కార్పొరేషన్‌లో మరో 30 మంది ఉన్నారని, మొత్తం 80 మంది ఇంజినీరింగ్ సిబ్బంది ఉన్నా బ్రిడ్జి నిర్మాణానికి తీరిక లేదా? అని ప్రశ్నిస్తున్నారు. అప్పటి తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి దృష్టికి, ఇప్పటి కూటమి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు.

ప్రజా పరిష్కారాల వేదికలో...

సోమవారం జరిగిన ప్రజా పరిష్కార వేదికలో అడిషనల్ కమిషనర్‌ను కార్పొరేటర్ నరసింహాచారి నిలదీశారు. దీంతో అడిషనల్ కమిషనర్ చరణ్‌తేజ్‌రెడ్డికి, కార్పొరేటర్ నరసింహాచారాకి వాగ్వివాదం చోటు చేసుకుంది. అధికారులను చేతగాని వాళ్లు అని ఎలా అంటారని చరణ్‌తేజ్‌రెడ్డి మండిపడ్డారు. కార్పొరేటర్ నరసింహాచారి సమాధానం ఇస్తూ అధికారుల చేతగానితనం అని తాను అనలేదని సర్దుకున్నారు. ఏది ఏమైనా 20 అడుగుల ఐరన్ బ్రిడ్జి ప్రతిపాదన మరోసారి తెరకెక్కింది.

వ్యవసాయ మార్కెట్ల ప్రైవేటీకరణపై 'ఫైర్'

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, శ్రీకాళహస్తి

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు జాతీయ వ్యవసాయ మార్కెట్లను ప్రైవేటీకరించడానికి తీసుకొచ్చిన జీవో పత్రాలను రైతుసంఘాల ఆధ్వర్యంలో దహనం చేశారు. మార్కెట్ల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తిరుపతి కలెక్టరేట్ ఎదుట సోమవారం రైతుసంఘాల రాష్ట్ర అధ్యక్షులు మాంగాటి గోపాల్‌రెడ్డి, రైతుసంఘం జిల్లా కార్యదర్శి హేమలత, రైతుకూలి సంఘం జిల్లా కార్యదర్శి రామిశెట్టి వెంకయ్య మాట్లాడుతూ రైతు నాయకుడు జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ ప్రాణాలను కాపాడాలని, మూడు నల్లచట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన మోడీ, అమలు చేయకుండా దొడ్డిదారిన జాతీయ మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చి రైతులను మోసం చేశారన్నారు. రైతులకు మద్దతు ధర ఇవ్వాలని ఢిల్లీ సరిహద్దుల్లో చేస్తున్న పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జేసీ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రాన్ని పంపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాటూరి వెంకటరత్నం, శివారెడ్డి, బండి చలపతి, ప్రవీణ్, సిహెచ్ శివ, వైఎస్ మణి, పద్మనాభం పాల్గొన్నారు.

మయూర షుగర్స్ బకాయిలు చెల్లించాలని వినతి

మయూర సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన బకాయలు చెల్లించకుండా గత ఐదు సంవత్సరాలుగా కంటికి కనిపించకుండా దాక్కున్న యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని కోరారు రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాలు చేయగా కేవలం 16 కోట్లు మాత్రమే చెల్లించారని, ఇంకా 30కోట్ల రూపాయలు చెల్లించాలని, దీనిపై ఎవరూ పట్టించుకోకుండా పోవడం రైతులు డీలా పడిపోయారన్నారు .వెంటనే అతని ఆస్తులు వేలం వేసి రైతులకు బకాయిల చెల్లించాలని, చెక్ బౌన్స్ కేసులో అతనిని అరెస్టు చేయాలని, అతని భూముల లో పంట పండిస్తున్న అసిస్టెంట్ కేన్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాంగాటి గోపాల్ రెడ్డి, వెంకయ్య, వెంకటరత్నం,పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో ఎపిరైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం చివరకు వ్యవసాయాన్నీ ప్రైవేట్‌పరం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని రైతుసంఘం నాయకులు ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరికి నిరసనగా సంయుక్త కిసాన్‌మోర్చా పిలుపు మేరకు ఆర్డీవో కార్యాలయం ఎదుట అంగేరి పుల్లయ్య, దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. 2021లో పార్లమెంట్ సాక్షిగా ప్రధాని మోడీ నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటూ రైతులకు క్షమాపణలు చెప్పారని గుర్తు చేశారు. అయితే దొడ్డిదారిన కార్పొరేట్ కంపెనీలకు మేలు జరిగేలా వ్యవసాయాన్ని ప్రైవేటీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం దిశా నిర్దేశం చేస్తూ సర్క్యులర్ జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఢిల్లీ పోరాట రైతుల డిమాండ్ల సాధన, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని మార్కెట్ కమిటీలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరుతూ రైతు సంఘం నాయకులు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ 27 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారనీ, ఆయన ఆరోగ్యం విషమించినా మోడీ సర్కారులో చలనం లేదని మండిపడ్డారు. అనంతరం ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నాయకులు పెనగడం గురవయ్య, శంకరయ్య, గంధం మణి, ముని శంకర్, నాగరాజు, రాపూరు సుబ్రమణ్యం, వేణు, అన్వర్ బాషా, వెంకటేష్, వెలివేంద్రం సుధాకర్, నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో టిడిఆర్ బాండ్లు ఇస్తాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మాస్టర్ ప్లాన్ల రోడ్ల కారణంగా భూమి కోల్పోయిన అర్హులకు ఫిబ్రవరి నాటికి టిడిఆర్ బాండ్లు మంజూరయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే తమ సొంత భూముల విలువ పెంచుకునేందుకు మాస్టర్‌ప్లాన్ల రోడ్ల పేరిట నిధులు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. తిమ్మినాయుడుపాలెం పరిధిలోని తిరుమలరెడ్డినగర్ సచివాలయం ఆవరణలో రెవెన్యూ సదస్సు సోమవారం ఉదయం జరిగింది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులతోపాటు తహశిల్దార్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. 50వ డివిజన్ కు సంబంధించిన రెవెన్యూ సమస్యలను తెలుగుదేశం, జనసేన నాయకులు సదస్సు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, క్లస్టర్ ఇన్చార్జీలు బిజి కృష్ణయాదవ్, పులుగోరు మురళి, శ్రీధర్ వర్మ, వెంకటరత్నం, మన్యం శ్రీనివాసులు, కార్పోరేటర్లు అనిల్, రాధా రెడ్డి, అన్నా అనిత పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో గృహ నిర్మాణశాఖ మంత్రి

తిరుమల : శ్రీవారిని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి దంపతులు సోమవారం తెల్లవారుజామున దర్శించుకున్నారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయం చేరుకని తిరుగు ప్రయాణమయ్యారు.

5న స్థానికులకు శ్రీవారి దర్శన టోకెన్లు జారీ

తిరుమల : శ్రీవారి దర్శనార్థం తిరుపతి స్థానికులకు 2025, జనవరి 5న స్థానిక దర్శన కోటా టోకెన్లను టిటిడి జారీ చేయనుంది. గత టిటిడి బోర్డులో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి నెలా మొదటి మంగళవారం స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించనున్నారు. 2025, జనవరి 7వ తేదీ మొదటి మంగళవారం స్థానికులకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు జనవరి 5న (ఆదివారం) తిరుపతి మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలోను, తిరుమల బాలాజీ నగర్ లో శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు. తిరుపతి అర్బన్, రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలతో పాటు తిరుమలలోని స్థానికులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందవలసి ఉంటుంది.

27న విక్రమ్ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పట్టణంలోని విక్రమ్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, సీడ్ ఆఫ్, డిఆర్‌డిఏ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు విక్రమ్ కళాశాల ప్రిన్సిపల్ పట్టాభి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కొత్త కోనేరు పక్కన గల విక్రమ్ డిగ్రీ కళాశాల నందు ఉదయం 9 గంటలకు జాబ్‌మేళా ప్రారంభమవుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలైన ఇసుజు మోటార్స్ ఇండియా, ఫోర్ట్ మేనేజ్‌మెంట్, అపాచ్ ఫుట్‌వేర్ ఇండియా తదితర కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకుంటాయన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ, డిప్లమా, ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత అయిన యువతీ యువలు ఈ జాబ్‌మేళాలో పాల్గొనవచ్చునని చెప్పారు.

1నుంచి భూములు భారం

- రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపు
- జిల్లాపై రూ.15 కోట్ల భారం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కూటమి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఛార్జీలను 20-25శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జనవరి 1 నుంచి భూములకు సంబంధించి అన్ని రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఈ మేరకు తిరుపతి జిల్లాలో రిజిస్ట్రేషన్ చేసుకునేవారిపై 15 కోట్ల భారం పడనుంది. గత వైసిపి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఛార్జీలను భారీగానే రెండుసార్లు పెంచింది. తాజాగా చంద్రబాబునాయుడు సైతం పెంచడంతో రియల్టర్లు ఆందోళనకు గురవుతున్నారు. ఈ రిజిస్ట్రేషన్ ఛార్జీల భారంతో ల్యాండ్ ఓనర్ దగ్గర అగ్రిమెంట్ కుదుర్చుకుని ఆ భూమిని భూమిదారు నుంచి కొనుగోలుదారు తీసుకుంటే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గణనీయంగా పడిపోయే ప్రమాదం ఉందని రియల్టర్లు ఆందోళన చెబుతున్నారు. డబుల్ రిజిస్ట్రేషన్లు లేని కారణంగా

ప్రభుత్వానికి ఆదాయం తగ్గే అవకాశం ఉందన్నది వారి వాదన.

తిరుపతి జిల్లాలో బాలాజీ రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి మరో 16 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉన్నాయి. రోజువారీ ఎక్కువ రిజిస్ట్రేషన్ చేసే కార్యాలయాలు తిరుపతి అర్బన్, రూరల్, రేణిగుంట,చంద్రగిరి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వెంకటగిరి, సత్యవేడుల్లో ఆదాయం ఎక్కువగా వస్తుంటుంది. రోజుకు 15-20 వరకూ రిజిస్ట్రేషన్లు ఈ ప్రాంతంలో జరుగుతూ ఉంటాయి. ప్లాట్లు, వ్యవసాయ భూముల క్రయవిక్రయాలు, షాపుల రిజిస్ట్రేషన్లు అన్నీ కలిపి దాదాపు రోజుకు 350 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరుగుతూ ఉంటాయి. ఏకాదశి, పంచమి రోజుల్లో మాత్రం 500 పైగా రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉందని జిల్లా రిజిస్ట్రార్ చెబుతున్నారు. సరాసరి 350 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగితే రోజుకు 3 కోట్ల నుంచి 4 కోట్ల వరకూ ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. సరాసరి 2 కోట్ల వరకూ నికరంగా ఆదాయం అనుకుంటే పెంచిన ఛార్జీలు 50 లక్షలు, నెలకు 15 కోట్ల మేర రిజిస్ట్రేషన్ చేసుకునేవారిపైన భారం పడనుంది. జనవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ చేసుకునేవారిపై భారం పడనుంది.

నిత్య జీవితంలో గణిత ఆవర్తనాలు అవశ్యం

ప్రజాశక్తి - క్యాంపస్

గణిత ఆవర్తనాలు నిత్య జీవితంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వాటి ఆవశ్యకత ఎంతో ఉందని నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్సిటీ విసి ఆచార్య ఎస్ విజయభాస్కరరావు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత రెండు రోజులుగా గణిత విభాగం ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల "గణిత శాస్త్రం, దాని అనువర్తనాలు 2024" జాతీయ సదస్సు ఆదివారంతో ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విక్రమ సింహపురి వీసి ఆచార్య విజయభాస్కరరావు మాట్లాడుతూ గణితం మానవ జీవితంలో విడదీయలేని అనుబంధాన్ని కలిగి ఉందని అన్నారు. పెరుగుతున్న టెక్నాలజీ అనుగుణంగా గణితంలోనూ అనువర్తనాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, కన్వీనర్ జయసుబ్బారెడ్డి, మాజీ విసి సరోజమ్మ, సుధాకరయ్య, సుగుణమ్మ, భారతి పాల్గొన్నారు.

పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్‌కు రెండు జాతీయఅవార్డులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ప్రజాసంబంధాల వ్యాప్తి కోసం ఉత్తమ కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పిఆర్ఎస్ఐ) తిరుపతి చాప్టర్‌కు జాతీయ స్థాయిలో అవార్డు లభించింది. ఛత్తీస్‌ఘడ్ రాజధాని రాయపూర్లో గల బాబిలోన్ ఇంటర్నేషనల్ హోటల్లో సోమవారం జరిగిన 46వ జాతీయ ప్రజాసంబంధాల సదస్సు ముగింపు కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఛత్తీస్‌ఘడ్ ఉప ముఖ్యమంత్రి అరుణ్ సావో చేతులమీదుగా ఈ అవార్డును తిరుపతి చాప్టర్ చైర్మన్ కె.శ్రీనివాసరావు, సెక్రటరీ డి.చంద్రమోహన్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డా. అజిత్ పాథక్, ఉపాధ్యక్షుడు యుఎస్.శర్మ, సెక్రటరీ జనరల్ పిఎల్‌కె.మూర్తి పాల్గొన్నారు. ఈ జాతీయ అవార్డు రావడం పట్ల టీటీడీ ప్రజాసంబంధాల అధికారి డా.టి.రవి, పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ వ్యవస్థాపక ఛైర్మన్ సి.రమాకాంతశర్మ, ఉపాధ్యక్షులు చంద్రమోహన్‌రావు, కోశాధికారి ఆచార్య చక్రవర్తి రాఘవన్, మాజీ ఛైర్మన్లు డా.స్వరాజ్యలక్ష్మి, డా.ఎన్.బి.సుధాకర్ రెడ్డి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఎన్.బి.హర్షవర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆర్సీకె.రాజు హర్షం వ్యక్తం చేశారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి : సిపిఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుమల బైపాస్‌రోడ్డు కొర్లగుంట జంక్షన్లో 20-1-200/ఏ వద్ద డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందని, శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ చరణ్‌తేజ్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. పెద్దకాపు వీధి లేఔట్‌లో నిత్యం పొంగుతున్న యుడిఎస్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నగర కార్యదర్శి కె.వేణుగోపాల్, పి.బుజ్జి, ఎం.నరేంద్ర, ఎ.రాధాక్రిష్ణ, ఆర్.మల్లికార్జునరావు, ఎం.రాజు, పి.రమేష్ పాల్గొన్నారు.

మొత్తం 32 వినతులు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 32 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుమారు 32 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్ పాల్గొన్నారు.

డ్వాక్రా రుణాల రికవరీ 'గోరంతే'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

డ్వాక్రా రుణాల దుర్వినియోగంలో చియ్యవరం పంచాయితీ మాజీ సంఘమిత్రలు మెక్కింది కొండంత అయితే.. కక్కింది గోరంతేనని స్త్రీ నిధి రికవరీ క్యాంప్ అధికారులు తేల్చేశారు. ఇటీవల తొట్టంబేడు మండలం చియ్యవరం పంచాయతీలో వెలుగు మహిళలు కట్టే స్త్రీ నిధి రుణాలను సక్రమంగా బ్యాంకు ఖాతాలకు జమ చేయకుండా మాజీ సంఘమిత్రలు 2 కోట్లా 16 లక్షల రూపాయలను పక్కదారి పట్టించారు. దీంతో ఆ ఇద్దరు సంఘమిత్రలను అధికారులు విధుల నుంచి తొలగించారు. గడువు నిర్దేశించి రికవరీకి ఆదేశించారు. అయితే ఆ సంఘమిత్రల నుంచి సరైన స్పందన లేకపోవడంతో సోమవారం స్త్రీ నిధి రికవరీ క్యాంప్ అధికారులు చియ్యవరం గ్రామానికి విచారణకు వెళ్లారు. 2 కోట్లా 16 లక్షలకు గాను సంఘమిత్రలు ఇప్పటివరకు రికవరీ కింద చెల్లించింది కేవలం 54 లక్షల రూపాయలు మాత్రమేనని గుర్తించారు. గతంలో దుర్వినియోగమైన స్త్రీ నిధి రుణాలతో పాటు మరో 13 లక్షల రూపాయలు పక్కదారి పట్టినట్లు అధికారులు పసిగట్టారు. ఇచ్చిన గడువులోగా దుర్వినియోగమైన సొమ్మును కట్టకపోవడం, మరో 13 లక్షల రూపాయల అవినీతి బయటపడడంతో గ్రామ సంఘమే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవచ్చని అధికారులు తెలియజేశారు. స్త్రీనిధి ఏజీఎం హేమంత్ కుమార్, మునిరత్నం, తొట్టంబేడు ఏపీఎం ఇందిరాగాంధీ, స్త్రీనిధి మేనేజర్లు వనజ, మురళీకష్ణ, మల్లేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి విద్యుత్ పరిష్కార వేదిక

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి నగరంలో వినియోగ దారుల సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ శ్రీకారం చుట్టిందని ఆపరేషన్ టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విన్న కోటి చంద్ర శేఖర్ రావ్ తెలిపారు. 33/11 కె.వి రాజీవ నగర్, తొలప్ప గార్డెన్, ఎలమాండ్యం, ఇస్కాన్ , పార్క్ ఎస్.ఎస్. ఆర్. డి.ఓ ఆఫీసులో విద్యుత్ పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఇ రమేష్ , ఆంజనేయులు, ఏఈలు పుణ్యకోటి, హరి ప్రసాద్ , ఎల్.వి. నాగేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా నరువి హాస్పిటల్స్ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాలోని అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటైన నరువి హాస్పిటల్ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం హాస్పిటల్ చైర్మన్, వ్యవస్థాపకులు డాక్టర్ జీవి. సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. హాస్పిటల్ చైర్మన్ జీవి. సంపత్ మాట్లాడుతూ వాతావరణంలో మార్పు కోసం అవకాశం ఉన్నచోట మొక్కలను పెంచాలని, దీని ద్వారా హానికరమైన ప్రభావాలను వెనుకకు పంపే ప్రయత్నం చేయాలని సూచించారు. సహజ నీటి వనరుల క్షీణతను తగ్గించే అవకాశం మొక్కల పెంపకం ద్వారా సాధ్యమవుతుందన్నారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనాన్ని పెంపొందించడానికి చర్యలు చేపట్టిందని, నరువి హాస్పిటల్ తన వంతుగా నీటి వనరులను సంరక్షిస్తుందని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగంపై యువతలో మార్పు రావాలని, డ్రగ్స్ బానిసలు వలన సమాజానికి చాలా హానికరం అన్నారు. మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో నరువి హాస్పిటల్స్ వైస్ చైర్ పర్సన్ అనితా సంపత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పాల్, జనరల్ మెడిసన్ హెడ్ డాక్టర్ కురియన్ థామస్, ఈఎన్టీ హెడ్ డాక్టర్ మేరీ కురియన్, న్యూరాలజీ హెడ్ డాక్టర్ చిత్రాంబలం, జనరల్ మెడిసన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ గుణశేఖరన్ పాల్గొన్నారు.

స్కై డాన్స్ అకాడమీకి స్టేట్ ఛాంపియన్ షిప్

స్టేట్ ఛాంపియన్ షిప్‌ను దక్కించుకున్న స్కై డాన్స్ అకాడమి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చిత్తూరు జిల్లాలోని బైరెడ్డిపల్లిలో ఈ నెల 22వ తేదీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీల్లో పాల్గొన్న స్కై డాన్స్ సభ్యులకు రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్ షిప్ అభించింది. వివిధ జిల్లాల నుంచి, మండలాల నుంచి విచ్చేసిన డాన్స్ బృందాలు ఈ కళాజాతా పోటీల్లో పాల్గొన్నాయి. అందులో తిరుపతి జిల్లా పుత్తూరు స్కై డాన్స్ అకాడమీ పాల్గొంది. అందులో మొదటి సంవత్సరంలో స్టేట్‌లో మొదటి ఛాంపియన్‌షిప్‌గా స్థానం దక్కింది. డాన్స్ మాస్టర్ మధుసూదన్, లత, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పలువురు అభినందనలు తెలిపారు. ఇంకా డాన్స్ అకాడమీ మరెన్నో అవార్డులు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

నెల రోజుల్లో భూ సమస్యలు పరిష్కారం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కేవీబిపురం: రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదుల రూపంలో అందే భూ సమస్యలను నెల రోజుల్లో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. కేవీబీపురంమండలంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల్లో తెలిపితే అధికారులు విచారించి 30 రోజుల్లో పరిష్కరిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు మరమ్మతు పనులు వేగవంతం చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం స్థానిక టిడిపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదును వేగంగా పూర్తి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, జయరాం రెడ్డి, సుబ్బారెడ్డి, మనీ, బాలాజీ, కంద స్వామి, చెంగారెడ్డి, పాలమంగళ రమేష్, జనసేన మండల అధ్యక్షుడు థామస్, మునిశేఖర్ పాల్గొన్నారు.

సుబ్బయ్యకు ఉన్నం పరామర్శ

సుబ్బయ్యను పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఊపిరితిత్తుల సమస్యతో చెన్నై విజయ ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొందు తున్న తొట్టంబేడు సర్పంచి సుబ్బయ్యను తొట్టంబేడు మండల వైసిపి అధ్యక్షులు ఉన్నం వాసుదేవనాయుడు సోమవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తామంతా అండగా ఉండామని భరోసా ఇచ్చారు.

26న జిల్లా టెన్ని కాయిట్ పోటీలు

బండి శ్యాంసుందర్ రావు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఈనెల 26వ తేదీ గూడూరు పట్టణంలోని డిఆర్‌డబ్ల్యు కళాశాలలో జిల్లా టెన్నికాయిట్ పోటీలు నిర్వహిస్తున్నామని ఉమ్మడి నెల్లూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు బండి శ్యాంసుందర్ రావు సోమవారం తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో ఎన్నికైన వారు వచ్చే సంవత్సరం జనవరి 11,12 తేదీల్లో శ్రీకాకుళం జిల్లా పలాసలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంతగాని రమ్య పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలంలోని టీచర్స్ కాలనీ ప్రజలకు ముందస్తు క్రిస్మస్ కానుకగా వంద మంది మహిళలకు పాస్టర్ శేఖర్ ఉచిత చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది తమ వంతుగా పేదల కు సాయం చేయడం ఆనందంగా వుందన్నారు.

వైసీపీ పాపాలు పండుతాయ్: టిడిపి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డు పెటుకుని వైసిపి నాయకులు చేసిన పాపాలు త్వరలోనే పండుతా యని శిక్ష తప్పదని టీడీపీ బీసీ విభాగం నాయకులు సోమవా రం మీడియా ముఖంగా స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆయన అనుచరుల చేతుల్లో బాధింపబడ్డ ప్రతి కార్యకర్తకు, సామాన్యులకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చిత్తశుద్ధిని ఏమాత్రం శంకించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ సమావేశంలో మిన్నల్ రవి, డాక్టర్ ఉమేష్ రావు, బుజ్జి, కోట చంద్రశేఖర్ పాల్గొన్నారు.

క్రిస్మస్ ర్యాలీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ముందస్తు క్రిస్మస్ ర్యాలీని నిర్వహించారు. క్రిస్మస్ పర్వదిన ఔన్నత్యాన్ని, శాంతి సందేశాన్ని అసోసియేషన్ పెద్దలు ర్యాలీ ద్వారా ప్రజలకు తెలిపారు. అధ్యక్షుడు పాస్టర్ అంబ్రోస్, గౌరవ అధ్యక్షులు పాస్టర్ సుందర్ రాజు, జీవమని, ప్రధాన కార్యదర్శి పాస్టర్ రవి పాల్గొన్నారు.

ట్రాక్టర్ మంజూరు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామపంచాయతీకి నూతన ట్రాక్టర్ ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. నూతన ట్రాక్టర్‌కు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సోమవారం పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో పంచాయతీ అభివృద్ధి అంటే ఏమిటో తెలియకుండా పోయిందన్న, సర్పంచులు, ఎంపీటీసీలను ఉత్సవ విగ్రహాలుగా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలలోనే తుమ్మలగుంట గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ట్రాక్టర్ నడిపి, నూతన ట్రాక్టర్ ను పంచాయతీ సర్పంచ్, కార్యదర్శికి అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఖోఖో పోటీల్లో మంగళం విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ (జూనియర్ కళాశాల) మంగళం ట్రెండ్స్ లో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్న డి.ప్రత్యూష రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు తెలిపారు. ఈనెల 19 నుండి 22వ తేదీ వరకు పుత్తూరు ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలలో చిత్తూరు జిల్లా జట్టు తరపున ప్రత్యూష ఆడిందన్నారు. మంగళం ఫ్రెండ్స్ పాఠశాల విద్యార్థులు ఖోఖో, బేస్ బాల్, జంప్ రోప్ పోటీలలో రాణించి జాతీయస్థాయి, రాష్ట్రస్థాయిలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని వ్యాయామ ఉపాధ్యాయులు రామకృష్ణ తెలిపారు. ప్రత్యూషను ఉపాధ్యాయులు అభినందించారు.

అక్రమ సస్పెన్షన్లు రద్దుచేయకుంటే .. ఆర్ఎం కార్యాలయాన్ని ముట్టడిస్తాం..

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు డిపో పరిధిలోని కండెక్టర్, డ్రైవర్ల అక్రమ సస్పెన్షన్లు రద్దుచేయకుంటే తిరుపతి ఆర్ఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు హెచ్చరించారు. కార్మికుల అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలని కోరుతూ ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో గూడూరు డిపో వద్ద చేపట్టిన రిలే దీక్షలు సోమవారం 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షను సందర్శించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఈ డిపోలో డిఎం వైఖరి సక్రమంగా లేదని, ఒక వర్గం వారికి 1/2019 సర్క్యులర్ ని అమలు చేస్తూ, మరొకరికి అది అమలు చేయకపోవడం చాలా విచిత్రమైన వైఖరిని, రాజ్యాంగం ప్రకారం అమలు చేయాల్సిన విధులను తప్పుదోవ పట్టిస్తూ కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. పద్ధతి మార్చుకోకపోతే జిల్లాలోని అన్ని డిపో లలో దీక్షలు చేపడతామని, జిల్లా ఆర్ఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సస్పెండ్‌కు గురైన కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు, సిఐటియు నాయకులు పాల్గొనడం

నైపుణ్య విద్యతోనే జీవిత లక్ష్యం

గిరిజన నవ సమాజ్ వేడుకల్లో రిజిస్ట్రారు ఆచార్య భూపతి నాయుడు

రిజిస్ట్రారును సన్మానిస్తు దృశ్యం

ప్రజాశక్తి - క్యాంపస్ : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యంతో కూడిన విద్యను అందిపుచ్చుకున్నప్పుడే జీవిత లక్ష్యం సాధించే అవకాశాలు మెండుగా ఉంటాయని స్వియూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు పేర్కొన్నారు. వర్సిటీలోని సెనేట్ హాల్ లో గిరిజన నవ సమాజ్ తృతీయ వార్షికోత్సవాన్ని నవ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు పాలిత్యా శివశంకర్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించడానికి రూ.1215 కోట్లను వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఎస్వీయూ పరిధిలోనూ 20వేల చదరపు అడుగుల స్థలాన్ని ఇందుకోసం సమకూర్చామన్నారు. ఎస్వియూలో చదివి ఇక్కడే రిజిస్ట్రారు హోదాలో పని చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.సుధారాణి మాట్లాడుతూ వ్యక్తిగా సాధించలేని పనిని సమూహంగా ఏర్పడి సాధించే అవకాశాలు ఉన్నాయని, హేళన మాటలకు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎస్వియూ ఆర్ట్స్ కళాశాల డీన్ ఆచార్య మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థులు అంతరాలను వీడి జీవితంలో లక్ష్యసాధన కోసం శ్రమించాలని, విద్యార్థి దశ చాలా గొప్పదని ఎక్కడ సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. మాజీ ప్రిన్సిపాల్ పద్మనాభం మాట్లాడుతూ విద్యార్థి సంఘాల నాయకుడిగా శివశంకర్ నాయక్ అభ్యుదయానికి అవసరమైన కార్యక్రమాలను చేయాలని నిత్యం తపిస్తుంటాడన్నారు. విద్యా జ్ఞానాన్ని ఎవరు దొంగలించలేరని, ప్రతిభ, ఉత్పత్తి, అభ్యాసం ఈ మూడింటిని విద్యార్థులు తప్పనిసరిగా అనుసరించి, కష్టిస్తే జీవిత లక్ష్యం సాధించవచ్చన్నారు. గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షు పాలిత్యా శివ శంకర్ నాయక్ మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం, విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించుకోవడానికి తగిన కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. రూయా, స్విమ్స్ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు రక్తదానం చేస్తున్నామన్నారు. విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలను చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అతిథులకు, విద్యార్థి సంఘాల నాయకులకు ఘన సత్కారం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ నేపథ్య గాయకుడు దేవా, ఆనందయ్య ఆలపించిన భక్తి, సినిమా గీతాలు అందరినీ అలరించాయి. విజయ్ తన మిమిక్రీతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మాసుమయ్య, ఉమ్మడి అనంతపురం జిల్లా జిఎన్ఎస్ అధ్యక్షులు బాలునాయక్, తిరుపతి జిల్లా అధ్యక్షులు సురేంద్ర, ఎస్వియు అధ్యక్షులు వెంకటాద్రి, సూర్య పాల్గొన్నారు.

మా రోడ్డు మాకు ఇప్పించండి..!

- ఈసీఐఎల్ కంపెనీ దౌర్జన్యాన్ని అరికట్టండి
- రెవెన్యూ అధికారులకు చిందేపల్లి గ్రామస్తుల వినతి

తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న చిందేపల్లి గ్రామస్తులు

ప్రజాశక్తి -ఏర్పేడు: 'ఈసీఐఎల్ కంపెనీ దౌర్జన్యాలను అరికట్టి మా రోడ్డును మాకు ఇప్పించండి..' అంటూ సోమవారం చిందేపల్లి రెవెన్యూ సదస్సులో ఏర్పేడు తహశీల్దారు భార్గవికి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు మాట్లా డుతూ 75 సంవత్సరాల క్రితం నుండి తమ గ్రామానికి పూతలపట్టు -నాయుడుపేట జాతీయ రహదారి నుండి గ్రావెల్ రోడ్డు వుందని, కేంద్రప్రభుత్వ నిధులతో మట్టి రోడ్డును తారు రోడ్డుగా(ఆర్అండ్‌బి) 20 సంవత్సరాల క్రితమే నిర్మించారని, అయినా గత ప్రభుత్వంలో అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారంతో ఈసీఐఎల్ కంపెనీ కుట్రపూరితంగా చిందేపల్లి రోడ్డును కబ్జా చేసిందని వివరించారు. ఈసీఐఎల్ కంపెనీ అక్రమాలను అరికట్టి తమ రోడ్డు తమకు ఇప్పించాలని గ్రామస్తులు కోరారు. స్పందించిన తహశీల్దారు భార్గవి చిందేపల్లి రోడ్డు సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

రేణిగుంటలో

బుచ్చినాయుడు కండ్రిగ: రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సు నిర్వహిస్తోందని మండల తహశీలా ్దరు ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని కనమ నంబేడు సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లా డుతూ భూసమస్యలపై అర్జీల అందిస్తే పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శ్మశానానికి వెళ్లటానికి దారి లేక మృతదేహాల్ని పంట పొలాలలో తీసుకెళుతూ అవస్థలు పడుతున్నామని, శ్మశానికి దారి సౌకర్యం కల్పించాలని కోరారు. రైతులు పలు భూ సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఐ విశ్వనాథ నాయుడు, ఆర్ఐ నల్లయ్య, డిప్యూటీ సర్వే రాజ్ కుమార్ వీఆర్వో జగదీష్ పాల్గొన్నారు. కబ్జాకు గురైన చెరువులను పెద్ద డ్రైనేజీ కాలువలను పార్కు స్థలాలను కాపాడాలని ఎమ్మెల్యేని కోరారు ఎమ్మెల్యే స్పందిస్తూ తహశీల్దారుకు సిపిఎం నేతలు ఇచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

విఆర్ఎలకు ఉద్యోగోన్నతులు కల్పించండి: సీఐటీయూ

ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : రెవెన్యూ శాఖ పరిధిలో పనిచేస్తున్న విఆర్ఎలకు ఉద్యోగోన్నతలు కల్పించాలని కోరుతూ సిఐటియు అనుబంధ తిరుపతి జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డికి సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు మండల రెవెన్యూ కార్యాలయాల్లో అటెండర్, రికార్డు అసిస్టెంట్, వాచ్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గుర్తు చేశారు. ఆ పనులన్నీటిని ఏళ్ల తరబడి గ్రామ రెవెన్యూ సహాయకులే చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ పోస్టులన్నిటినీ అర్హత ఉన్న వీఆర్ఏలతో భర్తీ చేశారని, శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో కూడా ఆ తరహా ప్రయత్నం చేయాలని కోరారు. స్పందించిన ఆర్డీవో పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, వీఆర్ఏలు అంకయ్య, బాబు, నాగరాజు పాల్గొన్నారు.

పర్యావరణ పరి రక్షణకు మొక్కలు పెంపకం

ప్రజాశక్తి -వెంకటగిరి : వెంకటగిరి రూరల్ మండల పరిధిలోని మోడల్ స్కూల్‌లో పర్యావరణ రక్షణకు మొక్కల పెంపకం నర్వహిస్తున్నారు. సమరసిత సేవా ఫౌండేషన్ బాల వికాస కేంద్ర రాష్ట్ర మహిళా కన్వీనర్ ఉపాధ్యాయులు అద్దంకి విజయలక్ష్మి ఆధ్వర్యంలో అల్లు అర్జున్ తిరుపతి జిల్లా వెంకటగిరి టౌన్ లో మోడల్ స్కూల్ నందు అల్లి నేరేడు మొక్కలు నాటారు. స్థానిక స్కూల్ ప్రిన్సిపల్ డి తులసి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు సిహెచ్ ప్రసూనమ్మ శివకుమారి సురేఖ, రాజేశ్వరి నివృద్ధి భాను, పీఈటి మహేష్ రవి రాహుల్ హరీష్ రెడ్డి వారి చేతుల మీదుగా మొక్కలు నాటారు.

సీఎస్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: డైలీ ప్రామిస్ తో కూడిన 2025 సిఎస్ఐ తిరుపతి, ఫాస్ట్రేట్ క్యాలెండర్లను సోమవారం ఆవిష్కరించారు. స్థానిక కుర్ర కాలువలోని సి.ఎస్.ఐ చర్చిలో తిరుపతి ఫాస్ట్ రేట్లు గల తిరుపతి , మంగళి పట్టు, , చెర్లోపల్లి, కరకంబాడి, కుర్రకాలువ కరకంబాడి చర్చిల సంయుక్త సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఎస్ఐ తిరుపతి ఫాస్ట్రేట్ కార్యదర్శి ఎలమంచిలి ప్రవీణ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెలలో కురకాలువ సిఎస్ఐ చర్చి నిర్మాణం పూర్తవుతారని, వెంటనే మూడు నెలలలో మంగళి పట్టు లో కూడా నిర్మాణం పూర్తవుతాదని, తిరుపతి టౌన్ చర్చి విషయమై వేలూరు సిఎస్ఐ డయాసిస్ బిషప్, ప్రధాన కార్యదర్శి తో చర్చించ నున్నామనీ తెలిపారు.

శ్రీగాయత్రిలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న శ్రీ గాయత్రి విద్యార్థులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నా రు లు ఏసు క్రీస్తు జననం, క్రిస్మస్ విశిష్టతను తెలుపుతూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రశాంత్ మాట్లాడుతూ.. క్రిస్మస్ విశిష్టతను తెలిపి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ శివ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీహరి, సోనియా, రఫీ, శివయ్య, సుప్రజ, మస్తాన్బీ, హరిత , సుప్రియ, యామిని, ధనశ్రీ, నజీరా, సమ్రిన్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి- తిరుపతి: తిరుపతి నగర పరిధిలోని వెంకటరెడ్డి కాలనీవాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని పాన్ చెరువు ఆక్రమణదారులపై కేసులు పెట్టాలని కోరుతూ తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు సిపిఎం బృందం సోమవారం వినతి పత్రం అందించింది. తిమ్మినాయుడుపాలెం ఒకటో వార్డు సచివాలయం వద్ద సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రమణ్యం, నగర కార్యదర్శి కే వేణుగోపాల్, నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు పి బుజ్జి మాట్లాడుతూ వెంకటరెడ్డి కాలనీలో దాదాపు 20 సంవత్సరాల నుండి దళిత, గిరిజనులు నివసిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. వెంటనే వెంకటరెడ్డి కాలనీ వాసులకు మంజూరు చేయాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రానికి స్థలం కేటాయించండి..

అంగన్‌వాడీ కేంద్రానికి పాన్ చెరువు ఆక్రమణకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కబ్జాకు గురైన చెరువులను పెద్ద డ్రైనేజీలను, పార్కు స్థలాలను కాపాడాలని ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే తహశీల్దారు స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వైద్యానికి సాయం అందించండి: సరస్వతి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జూనియర్ ఎన్టీఆర్ అభిమాని అయిన తన కుమారుడు కౌశిక్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న జూనియర్ ఎన్టీఆర్ తన కుమారుడితో ఫోన్లో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించారని, దీంతో ఎన్టీఆర్ అభిమానులు కూడా లక్షల రూపాయలు ఆపరేషన్ కోసం సహాయం చేశారని కౌశిక్ తల్లి సరస్వతి తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కౌశిక్ కు ఆపరేషన్ విజయవంతం అయ్యిందని, అయితే ఇంకా 20 లక్షల రూపాయలు ఆసుపత్రికి చెల్లించాలని, జూనియర్ ఎన్టీఆర్, దాతలు స్పందించాలని వేడుకొన్నారు.

చట్టాలపై అవగాహన వుండాలి

ప్రజా ప్రగతి ట్రస్ట్, స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన

విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న ప్రజా ప్రగతి ట్రస్ట్, స్మైల్ ఫౌండేషన్ సభ్యులు

ప్రజాశక్తి -కేవిబిపురం: విద్యార్థుల తల్లిదండ్రులకు చట్టాలపై అవగాహన వుండాలని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. కెవిబి పురం మండలం దిగువ పుత్తూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లి దండ్రులకు ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్మైల్ ఫౌండేషన్ సహకారంతో చట్టాలపై అవగాహనను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చెంచురామిరెడ్డి, మండల కో ఆర్డినేటర్ పొన్నెప్పరెడ్డి వేణుగోపాల్, ఉపాధ్యాయుడు దామోదరం అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మైల్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం ప్రతి దల్లిదండ్రులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి విద్యార్థి చదువుకుని ఉన్నత దశకు చేరుకోవాలన్నారు. ఏ గ్రామంలోనూ బాల్య వివాహాలు లేకుండా ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని సూచించారు. బాల్య వివాహం చేయించడం చట్టరీత్యా నేరం అని గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు కల్పిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు దిగువపుత్తూరు ఉపాధ్యాయుడు బాబు, సచివాలయం సిబ్బంది ప్రజా ప్రగతి ట్రస్ట్ సిబ్బంది ఈశ్వరయ్య, గంగయ్య పాల్గొన్నారు.

గిరిజన గురుకుల పాఠశాల ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలి

గురుకుల సెక్రటరీకి గిరిజన సంఘం వినతి..

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :

గిరిజన గురుకుల పాఠశాల ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ విజయవాడలో గురుకుల సెక్రటరీకి గిరిజన సంఘం నాయకులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా నెల్లూరు ఐటీడీఏ పరిధిలోని గిరిజన గురుకులాలు- ప్రభుత్వంలో ఎదురవుతున్న సమస్యలపై.విజయవాడలో గురుకులాల సెక్రటరీ కలిసి వినతిపత్రం అందించామన్నారు. మొత్తం 10 సమస్యలు వివరించామని ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. గురుకుల సెక్రటరీ మాట్లాడుతూ ప్రస్తుతం సమ్మె చేస్తున్న ఉపాధ్యాయులందరిపై సానుకూలంగా స్పందించి వారిని తక్షణం విధుల్లోకి తీసుకుని అన్ని విధాల అవసరమైన సహాయసకారాలు అందిస్తామన్నారు. ఇకనైనా సమ్మె మాని విధుల్లో చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుటుమల రామచంద్రయ్య, ఎన్‌టి గురుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్, ప్రభుత్వ గిరిజన హాస్టల్స్ రాష్ట్ర అధ్యక్షులు బి ఎల్ శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువారం చిరంజీవి, నెల్లూరు జిల్లా అధ్యక్షులు చౌటూరు శ్రీనివాసులు, ట్రెజరర్ ఏలూరు బుజ్జయ్య, చిత్తూరు జిల్లా ఆర్ వెంకటరమణ, కార్యదర్శి చిత్తూరు ఎన్జీవో తుపాకుల రమేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

జీప్ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- ఏర్పేడు :

జీపు ఢీకొని వ్యక్తి మృతి చందిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఏర్పేడు మండలం చిందేపల్లి క్రాస్ వద్ద దుర్గి పేరి గ్రామానికి చెందిన గాది వెంకటేష్ (36) కూలీల కోసం టీవీఎస్ ఎక్సెల్ లో వెళు ండగా జీప్ అతివేగంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృతుడి వద్దకు చేరుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఏర్పేడు సిఐ జయచంద్ర కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి శ్రీకాళహస్తి శివారుప్రాంతమైన రాజీవ్ నగర్ సమీపంలో చోటు చేసుకుంది. పట్టణంలోని ఎంఎంవాడకు చెందిన చెంచునాథ్ అలియాస్ ఖాన్(43) రాజీవ్ నగర్ కు ద్విచక్రవాహనంలో వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్లాడు. పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా రాజీవ్ నగర్ సమీపంలో శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రోడ్డుపై ఎదురుగా వస్తున్న ఆటో వేగంగా ఢీ కొంది. ఈ సంఘటనలో చెంచునాథ్ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. టూ టౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి కేసులో ఇద్దరు అరెస్ట్

-17 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ :

గంజాయి పట్టివేత కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి 11 కేజీల గంజాయిని పట్టుకున్నామని పోలీసులు తెలిపారు. పుత్తూరు లోని తిరుపతి,- చెన్నై జాతీయ రహదారి పున్నమి సర్కిల్ వద్ద డిఎస్పి రవి కుమార్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహశీల్దార్ అశోక్ రెడ్డి సమక్షంలో తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లాలోని విలుపురానికి చెందిన ఎం. మణి కుమారుడు ఎం ప్రభాకరన్ (25), తిరుపూర్ జిల్లాకు చెందిన మామి మేఘాద్రి (35)లు గంజాయి విక్రయిస్తుండగా అరెస్ట్ చేశామని సిఐ సురేంద్ర నాయుడు తెలిపారు. వారి వద్ద నుంచి సుమారు 2 లక్షల 55 వేల రూపాయలు విలువ చేసే 17 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది హెడ్ కాని స్టేబుళ్లు బి రవి, టి ఎం రామ మూర్తి, కానిస్టేబుళ్లు సి ఎం ఏకాంబరం, బాలకృష్ణ, కే. యమున పాల్గొన్నారని డిఎస్పి తెలిపారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

శేషాచలం అటవీ పరిధి అన్నమయ్య జిల్లా బాలపల్లి అటవీ ప్రాంతంలో మూడు ఎర్రచందనం దుంగలు కలిగి ఉన్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి, 3 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాలతో రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ ఆర్ఐ కృపానందుకు చెందిన ఆర్ఎస్ఐ కె.అల్లిబాషా ఆదివారం సాయంత్రం బాలపల్లి అటవీ ప్రాంతంలోని గుంజనా సెక్షన్ లో కూంబింగ్ చేపట్టారని టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. గంగరాజుపల్లి సమీపంలోని సున్నపురాళ్ల కోన వద్దకు చేరుకోగా ఒక వ్యక్త తచ్చాడుతూ కనిపించాడన్నారు. అతనిని చుట్టుముట్టి అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇతను అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. ఈ ఘటనపై టాస్క్ ఫోర్స్ పోలీసు హెచ్ సి సుబ్రహ్మణ్యం రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

భర్త మృతి, భార్యకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- రామచంద్రపురం(చంద్రగిరి):

రోడ్డు ప్రమాదంలో కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్య తీవ్ర గాయాల పాలైన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. చంద్రగిరి పోలీసుల కథనం మేరకు.. భార్యాభర్తలు ద్విచక్ర వాహనంలో తిరుపతి వైపు వస్తుండగా అదే వైపు నుంచి కారు వేగంగా వచ్చి వెనుక ఢీకొంది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయింది. ఈ ప్రమాదంలో భర్త బాలాజీ బాలు(40) మృతి చెందగా, భార్య మాధవి(38) తీవ్ర గాయాల పాలయ్యింది. వీరిది తిరుపతి రూరల్ మండలం తిరుచానూరుగా గుర్తించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ కొంత దూరం ముందుకు వెళ్లి,కారును వదిలి పారిపోయాడు. పోలీసులు సంఘటన స్థలానిక చేరుకొని గాయాల పాలైన మాధవిని అంబులెన్స్ వాహనంలో తిరుపతి ఆసుపత్రికి తరలించారు.మాధవి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతుడు బాలాజీ భౌతికకాయానికి శవ పంచానామా నిర్వహించి,పోస్ట్ మార్టం నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్ కి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో యువకుల దాడి

ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి):

మద్యం మత్తులో దాడికి పాల్పడటంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన చంద్రగిరి మండలంలో సోమవారం చోటుచేసుకుంది. చంద్రగిరి కొత్తపేట భారత నగర్‌కు చెందిన పి సుధాకర్ (37) ఏపీఎస్ ఆర్టీసీ కండక్టర్ గా కుప్పంలో విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం సుధాకర్ విధులు ముగించుకుని. చంద్రగిరి కి అర్ధరాత్రి సుమారు 11.30 గంటల ప్రాంతంలో ఒంటరిగా చంద్రగిరి బైపాస్ నుండి కొత్తపేట రైల్వే రోడ్డుపై (పుట్టాలమ్మ గుడి వైపు) నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని యువకులు మద్యం మత్తులో దాడి చేసి అతనిని తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడిలో అతను తలకి తీవ్ర గాయాలయ్యాయి. దాడి జరిగే సమయంలో స్థానికులు రావడంతో వారు అతడిని వదిలి పారిపోయారు. సమాచారం అందుకున్న చంద్రగిరి పోలీస్ రక్షక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం బాధితుడిని చంద్రగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా కి తరలించారు. సుధాకర్ తల భాగంలో ఎముక దెబ్బ తగలడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అమర ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించడంతో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు చంద్రగిరి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముందు రాజీనామా చేసి మాట్లాడండి: వైసిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిపై కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్ నిందారోపణలు చేశారని, ఇకపై విమర్శిస్తే ఊరుకోబోమని తిరుపతి టౌన్ బ్యాంకు వైస్ ఛైర్మన్ వాసు యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతిలో నాణ్యమైన రోడ్లు వేయలేదని, వైసీపీ హయాంలో అభివృద్ధి జరగనేలేదని వైసిపి నుండి రాజీనామా చేసిన కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్ వైసిపిని విమర్శించేముందు ఆ పార్టీ ద్వారా బి ఫాం పొంది కార్పొరేటర్ అయ్యారని, ముందు కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసి తర్వాత మాట్లాడాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అరుణ్ యాదవ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: TIRUPATI
O.S.No. 147/2023
A.Muni Theja ...Plaintiff
V/s
Gali Pushpanjali and 4 others ...Defendants
Summons To Defendant No.2
Surineni Hariprasad
S/o S.Ramakrishnama Naidu, Hindu. aged about 42 years, residing at No.98, 2nd floor, Prakasam road. Tirupati
Please take notice that the above suit i.e., O.S.No.147/2023 is posted to 20-01-2025 for your appearance. You are therefore directed by the above said Hon'ble Court to attend on **20-01-2025** at 10:30A.M and represent the matter either in person (or) through your advocate. Failing which the matter will be decided exparte.
By order of the Court.
L.Madhusudhan Reddy
Advocate - Tirupati. Cell: 9848175467.

BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISION-1, CHITTOOR,A.P
C.C.No. 40 of 2024
Between:
1.Ulli Arun Kumar,
2.Sapparam Babu ...Complainants
And
Movva Fin Corp(Arunodaya Financiers) and two others .....Opposite Parties
NOTICE TO OPPOSITE PARTY-1
1.Movva Fin Corp(Arunodaya Financiers)
Rep by its Authorised Signatory, having branch office at D.No.19-3-11/ A1,Ground Floor, Opp.Bliss Hotel, Renigunta Road, Tirupati-5175001
Sir,
Please take notice that the above Complainant filed above C.C.No.40 of 2024 against you and same is posted for your appearance on **07-01-2025**. Hence you are directed to appear before the above court on **07-01-2025 at 10-30 A.M** by in person or through your advocate and file your objections if any.Otherwise the next steps follows according to the law.
Sd/-A.DEVENDRANATH, B.Sc.B.L.,
Advocate for Petitioner/Complainant
Place:Chittoor, Date: 23.12.2024

మార్కుల ట్యాంపరింగ్

పట్టుబడ్డ ఎస్‌వి వెటర్నరీ కళాశాల అధ్యాపకుడు

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలోని కాలేజీ ఆఫ్ వెటర్నరీ సైన్స్‌లో ఒక విద్యార్థికి అనుకూలంగా మార్కులు వేసేందుకు జవాబు పత్రాన్ని ఒక అధ్యాపకుడు ట్యాంపరింగ్ చేసినట్లు తెలిసింది. కాలేజీ ఆఫ్ వెటర్నరీ సైన్స్‌లో పైథాలజీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ వాసు బాబు ఒక విద్యార్థికి అనుకూలంగా మార్కులు వేసేందుకు స్ట్రాంగ్ రూమ్ లోకి వెళ్లి జవాబు పత్రాన్ని ట్యాంపరింగ్ చేశారని సమాచారం. స్ట్రాంగ్ రూమ్ ఇన్‌ఛార్జి సీనియర్ అధ్యాపకురాలు స్ట్రాంగ్ రూంలో జవాబు పత్రాలను వేరే వ్యక్తి దొంగలించినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇందులో భాగంగా స్ట్రాంగ్ రూమ్ ఇన్‌ఛార్జ్ అధ్యాపకురాలు వెటర్నరీ సైన్స్ కళాశాలలో జరుగుతున్న పరిణామాలపై అందర్నీ విచారిస్తూ చివరికి పైథాలజీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ వాసు బాబు నిందితులుగా గుర్తించారు. దీనికి సంబంధించి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య పర్యవేక్షణలో త్రిసభ్య కమిటీని వేసి ఆయనపై విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పటికే వర్సిటీ కళాశాలలోని వివిధ విద్యార్థి సంఘాల నేతలు ఈ అంశంపై నిజా నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు. నేడు పరిపాలన భవనం ఎదుట పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పత్రిక ముఖంగా ప్రకటనలు ఇచ్చారు. వర్సిటీలో ఇంత జరుగుతున్నా వర్సిటీ ఉన్నతాధికారులకు తెలియకపోవడం సిగ్గుచేటని విద్యార్థి సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూంలోని జవాబు పత్రాలను ఒక అధ్యాపకుడు ఇలా దొంగలించి మార్కులు వేయడం సిగ్గుచేటు చర్య అని విద్యార్థి సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతపై కూడా విద్యార్థి సంఘాల నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వర్సిటీలోని మూడు కళాశాలలో ఏం జరుగుతుందనే అంశంపై ఉన్నతాధికారులకు స్పష్టమైన అవగాహన లేకపోవడం దీనికి ఓ కారణంగా చెప్పవచ్చు. ముఖ్యంగా ఇన్‌ఛార్జిల పాలనలో రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అభివృద్ధి కుంటుపడిందని చెప్పవచ్చు. ఈ అధ్యాపకుడిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశంపై కళాశాల డీన్ ను చరవాణి ద్వారా సంప్రదించగా స్పందించలేదు. వర్సిటీ ఇన్‌ఛార్జి విసిని సంప్రదిస్తే ఇలాంటి సంఘటన జరిగినట్లు తనకు సమాచారం లేదని కళాశాల డీన్‌ను అడిగి తెలుసుకుని సమాచారం ఇస్తానని చెప్పడం గమనార్హం.

అంగన్‌వాడీ హెల్పర్ పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -నాగలాపురం: నాగలాపురం మండలంలోని రాజులకండ్రిగ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ హెల్పర్ పోస్టు ఖాళీగా ఉన్నట్లు సిడిపిఒ శోభారాని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలనుకున్నవారు 21-35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి, 10 వ తరగతి ఉత్తీర్ణులైన జనరల్ కేటగిరీకి సంబంధించిన మహిళలు 6-01-2025 వ తేది లోపు పిచ్చాటూరు ఐసిడిఎస్ కార్యాలయానికి వెళ్లి వెళ్ళి దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

రైతులకు సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

రైతులు దేశానికి వెన్నెముక

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

దేశానికి రైతు వెన్నుముక లాంటివారని తహసున్నిసా బేగం తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ విస్డం క్లబ్, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయ అవగాహన సదస్సు, జాతీయస్థాయిలో అవార్డు పొందిన సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులను ఘనంగా సత్కరించారు. ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపకురాలు తహస్సున్నిసా బేగం అధ్యక్షతన జరిగింది. జాతీయ స్థాయిలో అవార్డు తీసుకున్న అప్పయ్య నాయుడు జీవామృతం ఎలా తయారు చేయాలి అనే అంశంపై ఎస్ జి ఎస్ స్కూల్లో విద్యార్థులకు చేసి చూపించారు. ఎస్ జి ఎస్ హెడ్మాస్టర్ చంద్రయ్య మాట్లాడుతూ తానూ ఒక రైతునని,చదువుతో పాటు వ్యవసాయం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.

చిన్నగొట్టిగల్లులో రాస్ స్వచ్ఛంద ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.వెంకటరత్నం ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. చిన్నగొట్టిగల్లు, పులిచెర్ల, రొంపిచెర్ల, యర్రావారిపాలెం మండలాల నుంచి దాదాపు 200 మంది రైతులు పాల్గొన్నారు. రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని రైతులు అన్నారు. 140 మంది పాడి రైతులకు కోటి 10 లక్షల రూపాయలను సంఘాల ద్వారా అందజేశారు. సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు, ప్రముఖ సైకాలజీ నిపుణులు చంద్రమౌళి, రాస్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు, రాస్ సిబ్బంది వాణి, భార్గవి, వనజ, నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రతిభావంతురాలు లక్ష్మమ్మకు మూడు చక్రాల సైకిల్‌ను పంపిణీ చేశారు.

అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం

ప్రజాశక్తి - తిరుమల: తిరుపతి లక్కీ ఫర్ యు ఎగ్జిమ్స్ కంపెనీకి చెందిన శ్రీ సూర్య పవన్ కుమార్ అనే భక్తుడు సోమవారం టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు ఒక కోటి 10 వేల 116 రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను అదనపు ఈవో అభినందించారు.

ప్రదర్శనలు నిర్వహిస్తున్న కళ్యాణి ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులు

మన దేశం గణిత శాస్త్ర మేధావులకు పుట్టినిల్లు

మనసుపెట్టి చూస్తే గణితం ఎంతో సులభం..

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి:): మన దేశం గణిత శాస్త్ర మేధావులకు పుట్టినిల్లు అని చంద్రగిరి పట్టణంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చాకిర్ అన్నారు. గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ జయంతిని పురస్కరించుకుని సోమవారం పాఠశాలలో విద్యార్థులు ఘనంగా గణిత శాస్త్ర దినాన్ని నిర్వహించారు. విద్యార్థులు గణితానికి సంబంధించిన సూత్రాలను చార్టులలో చిత్రీకరించి ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామా నుజన్ గణితాన్ని ఇష్టంగా చదివి ఎన్నో నూతన ప్రక్రియలు చేశాడని తెలిపారు.అందుకే రామానుజన్ పుట్టినరోజుని గణిత శాస్త్ర దినోత్సవం గా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గణితంలో చతుర్విధ ప్రక్రియలు ఎంతో ముఖ్యమని చెప్పారు. ప్లస్, మైనస్,ఇంటూ, డివైడెడ్ బై లే గణితంలో మూలమన్నారు. విర్థులకు గణితం లోని సూత్రాలు తెలిస్తే లెక్కలను ఎంతో సులభంగా వేయవచ్చునన్నారు. మనసును లగ్నం చేసి చూస్తే గణితం ఎంతో ఇష్టమైన సబ్జెక్ట్ అని తెలిపారు. గణితం వల్ల చురుకుదనం పెరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులు ఎక్కాలను పైనుంచి కిందికి కింది నుంచి పైకి నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పరీక్షలలో 100 శాతం మార్కులు పొందే సబ్జెక్ట్ గణితమేనని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

ఈసీఐఎల్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం

ప్రజాశక్తి- ఏర్పేడు: రోజు రోజుకి ఈసీఐఎల్ ఫ్యాక్టరీ యాజమాన్యం చుట్టుపక్కల గ్రామాల ప్రజల పట్ల సేఫ్టీ దృష్ట్యా నిర్లక్ష్యాన్ని అనుసరిస్తోందని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దీనికి నిదర్శనంగా సోమవారం సాయంత్రం 6.45 గంటల సమయంలో చటర్జీ నగర్ నుండి జగనన్న కాలనీ మీదుగా మిట్ట ఎస్‌టి కాలనీ, చిందేపల్లి కి వెళ్లే మార్గం పక్కన ఈసీఐఎల్ కంపెనీ ప్రహరీ గోడ వద్ద అధిక మొత్తంలో నిల్వచేసిన ప్రైమరీ కోల్ ఒక్కసారిగా గోడ ధ్వంసమై కోల్ రో రోడ్డు మీదకి దూసుకు రావడంతో రోడ్డుమీద ప్రయాణికులు ఎవరు లేకపోవడం వల్ల ఎటువంటి ప్రమాదం చోటుచేసు కోలేదు. ఫ్యాక్టరీ యాజమాన్యం గ్రామస్తులు ప్రయాణిస్తున్న రోడ్డు పక్కనే ఉన్న కంపెనీ ప్రహరీ గోడ వెలుపల అధిక మొత్తంలో కోల్‌ను నిల్వ చేస్తున్నారే కానీ గోడ పటిష్టంగా ఉందా? లేదా మర్చిపోతున్నారని, ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో ఎదురయ్యే ప్రమాదం రాకుండా ప్రజల ప్రాణాలకు భరోసాగా అధికారులు ఈసీఐఎల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు.

రాజకీయ చిచ్చు పెట్టొద్దు: టిడిపి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఓ వ్యక్తి సహజ మరణాన్ని వక్రీకరిస్తూ ప్రశాంతంగా ఉన్న బోనుపల్లిలో గ్రామంలో వైసిపి నాయకులు తమ స్వలాభం కోసం రాజకీయ చిచ్చు పెట్టాలని చూడటం మంచిది కాదని ఆ గ్రామ టిడిపి నేతలు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్ లో బోనుపల్లి గ్రామానికి చెందిన టిడిపి నేతలు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. మూడు రోజుల కిందట జలగం ముని సుబ్రహ్మణ్యం అలియాస్ మణి గ్రామంలోనే మరణించినట్లు తెలిపారు. అయితే అతని మరణాన్ని స్థానిక వైసిపి నేత వక్రీకరించి నేరాన్ని టిడిపి నేతలపై నెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అక్కడితో ఆగకుండా మృతుడి తమ్ముడితో అవాస్తవాలు చెప్పించి, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని కూడా భాగస్వామిని చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరుణాకర్ రెడ్డి లాంటి వ్యక్తులు వాస్తవాలు తెలుసుకోకుండా వైసిపి నేత మాటలను నమ్మి తనకు తానే తన విశ్వసనీయతను దెబ్బ తీసుకోకూడదని హితవు పలికారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు శవ రాజకీయాలు చేయడం మానాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ పాల సొసైటీ ఛైర్మన్ రావిళ్ల ముని రాజా నాయుడు, మాజీ సర్పంచ్ రామానాయుడు, అర్ధమాల ధనుంజయలు పాల్గొన్నారు.

వరాహి దేవి సేవలో ప్రత్యేక కార్యదర్శి ప్రద్యుమ్న దంపతులు

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండలంలోని రాయలచెరువు కట్టపై శ్రీ శక్తి పీఠంలో వెలసిన శ్రీ వరాహి దేవి సేవలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక కార్యదర్శి ప్రద్యుమ్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం శ్రీ శక్తి పీఠానికి విచ్చేసిన ప్రత్యేక కార్యదర్శి ప్రద్యుమ్న దంపతులకు, కుటుంబ సభ్యులకు పీఠం అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. మొదట శ్రీ వరాహి దేవికి ప్రద్యుమ్న దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మరకత కాళికాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రద్యుమ్న దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ఆ దంపతులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి, శేష వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జెసి శుభం బన్సల్, డిప్యూటీ తహశీల్దార్ అన్వర్ బాష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు రాజశేఖర్, వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం

- విసి ఆచార్య అప్పారావు

ప్రజాశక్తి - క్యాంపస్ : 'ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిద్దాం..క్యాన్సర్ నూ దూరం చేద్దాం..' అని ఇన్‌ఛార్జి విసి ఆచార్య అప్పారావు అన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్ర విభాగ వ్యవసాయ క్షేత్రంలో వర్సిటీ విద్యార్థినివిద్యార్థులతో కలిసి ఉపకులపతి, రిజిస్ట్రార్ లు చౌదరి చరణ్ సింగ్ జయంతి పురస్కరించుకుని జాతీయ రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విసి ఆచార్య అప్పారావు మాట్లాడుతూ చరణ్ సింగ్ రైతులకు చేసిన నిరంతర సేవలకు గుర్తుగా ఆయన జయంతిని కేంద్ర ప్రభుత్వం జాతీయ రైతు దినోత్సవం గా ప్రకటించిందని గుర్తు చేశారు. విద్యార్థులు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన పెంచుకొని, విద్యాధికులైన రైతులుగా మారి భవిష్యత్తు భారీ వ్యవసాయ ఉత్పత్తి దారులుగా ఎదగాలని కోరారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ ఇప్పటికే పల్లెలు యువజనం లేక నిర్జానంలోకి జారుకున్నాయని, భవిష్యత్తులో వ్యవసాయం సంక్షోభంలో పడుతుందనీ, విద్యార్థులు, యువత వ్యవసాయం పట్ల దృష్టి చారించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉద్యమకారుడు గంగాధర్ మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయన పదార్థాల వినియోగం తగ్గించి సేంద్రియ పద్ధతులను పెంపొందించుకోవాలని అందుకు కావలసిన విజ్ఞానాన్ని అందిస్తానని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. పాకనాటి హరికృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని చేపల, రొయ్యల పెంపకం, మేకల, గొర్రెల, పందుల, కోళ్ల ఫామ్స్ ను భారీ స్థాయిలో ఏర్పాటు చేసుకునేందుకు దాదాపు 50 శాతం రాయితీతో రైతులకు ఋణాలు ఇస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగ ఆచార్యులు నాగలక్ష్మి, విజయ, కామాక్షి, డా. వేణు, కల్చరల్ కోఆర్డినేటర్ డా. పత్తిపాటి వివేక్, ఆయుర్వేద డాక్టర్ జయరాం, వృక్ష శాస్త్ర జంతు శాస్త్ర, ఆక్వా కల్చర్ విభాగ ఒప్పంద అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రముఖులు